ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
10-11-2024
ఆదివారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 65 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
జయభేరి

## సీఎం టార్గెట్‌గా కేసీఆర్ సంచలన కామెంట్స్



2 లో

**జనాలను కాపాడాల్సింది పోయి.. భయపెడతారా?**

రౌడీ పంచాయితీలు చేయడం మాకూ తెలుసు....!
మేం ప్రశ్నిస్తే కర్రు తీసి వాత పెట్టినతా పని ఐతది..!
మేం అరెస్టులకు భయపడం రేవంత్..!
హాట్ కామెంట్స్ చేసిన మాజీ సీఎం కేసీఆర్



**మరాఠ ఓటర్లకు రేవంత్ పిలుపు**

# బీజేపీని ఓడించండి

2 లో

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల మధ్య ప్రచారం వేడెక్కింది. ఒకరిపై మరొకరు మాటల యుద్ధం తీవ్రతరం చేశారు. లేటెస్ట్ గా ప్రధాని నరేంద్రమోదీ చేసిన వ్యాఖ్యలపై మరోసారి ఫైర్ అయ్యారు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి. మిమ్మల్ని మోసం చేసిన బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడించాలంటూ మహారాష్ట్ర ఓటర్లకు పిలుపు నిచ్చారు.

**జయభేరి, ముంబై, నవంబర్ 9:**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల మధ్య ప్రచారం వేడెక్కింది. ఒకరిపై మరొకరు మాటల యుద్ధం తీవ్రతరం చేశారు. లేటెస్ట్ గా ప్రధాని నరేంద్రమోదీ చేసిన వ్యాఖ్యలపై మరోసారి ఫైర్ అయ్యారు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి. మిమ్మల్ని మోసం చేసిన బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడించాలంటూ మహారాష్ట్ర ఓటర్లకు పిలుపు నిచ్చారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి ముంబై వెళ్లారు సీఎం రేవంత్‌రెడ్డి. పార్టీ ఆఫీసులో మీడియాతో మాట్లాడారు. దేశంలోని మహారాష్ట్రలో ఎక్కువ మంది రైతు ఆత్మహత్యలు జరిగాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని పూర్తిగా మరిచారన్నారు.కేంద్రం తీసుకొచ్చిన నల్ల చట్టాలు వల్ల అదానీ, అంబానీలకు మేలు చేయాలని ప్రధాని మోదీ భావించారని దుయ్యబట్టారు. దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉందని చెబుతూనే, దేశ గతిని మార్చిన ఎందరో మహానుభావులకు ఈ గడ్డ జన్మనిచ్చిందన్నారు. జ్యోతిబాపూలే, బాలగాంగధర్ తిలక్, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బాబాసాహెస్ అంబేద్కర్ వంటి ఎందరో మహానుభావులు

## కాంగ్రెస్ రాష్ట్రాలు పార్టీ 'షాహి పరివార్'కు ఎటిఎం

- ఎంవిఎ అవినీతికి ప్రతీక
- ఎన్నికల్లో విజయానికి ఆ పార్టీ భారీగా అవినీతికి పాల్పడుతుంది
- మహారాష్ట్రను కాంగ్రెస్ ఎటిఎంను కానివ్వం
- అకోలాలో ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ




**జయభేరి, అకోలా, నవంబర్ 9:**

ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా ఆ రాష్ట్రం పార్టీ 'షాహీ పరివార్'కు ఎటిఎంగా మారుతుంటుందని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఆరోపించారు. ఈ నెల 20 నాటి మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి అకోలాలో ఒక ప్రచారం ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఎటిఎం కానివ్వబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్

...మిగతాది 2 లో

## ఫిల్మ్ నగర్లో ఆక్రమణలను తొలగించినా హైడ్రా



**జయభేరి, హైదరాబాద్:**

ఫిల్మ్ నగర్ లో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు శనివారం కూల్చివేసారు. ఫిలింనగర్ ప్రధాన రహదారి కలిసిన ఫిల్మ్ నగర్ రహదారి 9 కలిసిన చోట ఆక్రమించి నిర్మించిన కట్టడం పై హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేసారు. ఫిలింనగర్ లేఅవుట్ ను హైడ్రా అధికారులు పరిశీలించారు. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు జరిగినట్టు నిర్ధారించారు. అదే స్థలానికి అనుకుని వున్న యిల్లు ప్రహరీ కూడా ఆక్రమించి నిర్మించినట్టు నిర్ధారణ అయింది. అక్కడ రేకుల షెడ్డుతో పాటు ఆపక్కనే యింటి ప్రహరీని కూల్చేసారు. కూల్చివేతలు జరిగిన వెంటనే డెబ్రీస్ ను తొలగించారు. జీహెచ్ఎంసి mc ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి తో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మాట్లాడారు. వెంటనే రోడ్డు నిర్మించాలని జోనల్ కమిషనర్ కు సూచించారు. 15 ఏళ్లుగా అక్కడ నిర్మాణాలు వున్నాయి అని స్థానికులు చెప్పారు.



## దేశంలోనే మొదటి సీ ప్లేన్

### ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**జయభేరి, కర్నూలు, నవంబర్ 9:**

దేశంలోనే తొలిసారిగా సీప్లేన్ పర్యాటకం అందుబాటులోకి వచ్చింది. సరికొత్త సౌకర్యాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలోని పున్నమిఘాట్ నుంచి శ్రీశైలం వరకు 'సీ ప్లేన్'లో ప్రయాణించారు. ప్రకృతిని చూస్తూ జలమార్గం చేసే విహారం రాష్ట్ర పర్యాటక రంగానికి మరో ఆణిముత్యంగా చెప్పవచ్చు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఇతర కేంద్ర రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. రాష్ట్ర పర్యాటక రంగానికి మరింతగా ఊపు తీసుకొచ్చేందుకు విమానయానశాఖతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును రూపొందించింది.

...మిగతాది 2 లో

## ఏపీలో మరో దారుణం.. రెచ్చిపోయిన కామాంధులు



2 లో

బాలికపై మూడ్రోజుల క్రితం లైంగిక దాడి
స్థానిక పోలీసులను ఆశ్రయించిన చిన్నారి తల్లిదండ్రులు
లైంగిక దాడి జరిగి మూడ్రోజులు గడిచినా ఇంతవరకూ కేసు నమోదు కాని వైనం
ఒంగోలు రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స...
మాజీ మంత్రి ఆదిమూలపు సురేశ్ ఆగ్రహం
ఏపీలో వరస అత్యాచార ఘటనలు రాజకీయ తీవ్ర దుమారం

## మల్లారెడ్డికి మరిన్ని చిక్కులు



**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 9:**

పీజీ మెడికల్ సీట్లలో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి మరో సమస్య ఎదురైంది. మల్లారెడ్డి యూనివర్సిటీ స్థలంలోని ఐదెకరాలు తమకు చెందినవంటూ బాధితులు తెరపైకి వచ్చారు. స్థలాన్ని కొలిచేందుకు సర్వేయర్లు, అడ్వకేట్ తో వచ్చిన బాధితులను స్థానికులు అడ్డుకున్నారు. ఇరు వర్గాల వారికి కోర్టు ఆదేశాలు ఇస్తేనే స్థలాన్ని

...మిగతాది 2 లో

## రేవంత్ రెడ్డి బూతుల సీఎం

**జయభేరి, మెదక్:**

నర్సాపూర్ నియోజకవర్గ కుల్చారంలో నిర్వహించిన రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జయరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి దేశపతి శ్రీనివాస్, శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, పద్మ దేవేందర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

...మిగతాది 2 లో



▶▶ మొదటిపేజీ తరువాయి

## బీజేపీని ఓడించండి

ప్రజల్లో చైతన్యం నింపి దేశానికి ఒక దారి చూపారని వివరించారు. ఇంతటి ఘనతున్న మహారాష్ట్ర ఎవరి చేతుల్లోకి వెళ్లకూడదన్నారు. మహారాష్ట్రకు రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్‌కు తరలించుకుపోయారని ఆరోపించారు.మహారాష్ట్రలో బీజేపీ నేతలు కొద్దిరోజులుగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు సీఎం రేవంత్‌రెడ్డి. మోదీ అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే.. తామే నిజాలు చెబుతూనే ఉంటామన్నారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ప్రజలకు తెలంగాణలో అమలవుతున్న ఆరు గ్యారంటీలపై నిజాలు చెప్పడానికి ఇక్కడకు వచ్చానని తెలిపారు. తెలంగాణలో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చామన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. అన్నట్లుగానే 25 రోజుల్లో 22 లక్షల 22 వేల 067 మంది రైతులకు రూ.17,869 కోట్ల రూపాయలు మాఫీ చేసి చూపించామన్నారు. ఈ విషయంలో ఎవరికైనా వివరాలు కావాలంటే ఇవ్వడానికి తామే సిద్ధంగా ఉన్నామన్నారు.తెలంగాణ ప్రభుత్వంపై తొలుత ట్వీట్ చేసిన ప్రధాని మోదీ, ఆ తర్వాత దాన్ని తొలగించిన విషయాన్ని గుర్తు చేశారు తెలంగాణ సీఎం. ప్రభుత్వం ఏర్పడిన కేవల 10 నెలల్లో 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మీ పథకం కింద రూ.500 లకే గ్యాస్ సిలండర్ అందిస్తున్నామని గుర్తు చేశారు.50 లక్షల మంది.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ద్వారా లబ్ది పొందుతున్నారు. వరికి రూ.500 మద్దతు ధర అందించాం. కోటి 4 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వినియోగించు కున్నారు. ఇందుకోసం ఆర్టీసీకి ప్రభుత్వం రూ.3541 కోట్ల రూపాయలను అందజేసిందన్నారు.సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన సర్వే చేపట్టామని తెలిపారు. వచ్చే ఏడాదిలో జరగనున్న జనగణనలో తెలంగాణ కులగణనను పరిగణనలోకి తీసుకోవాలని కేబినెట్‌లో తీర్మానం చేశామన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

## పార్టీ 'షాహి పరివార్'కు ఎటిఎం

అంత ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నప్పుడు అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎంత అవినీతిమయంగా ఉంటుందో ఎవరైనా ఊహించుకోవచ్చునని ప్రధాని అన్నారు. 'కాంగ్రెస్ ఎక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసినా ఆ రాష్ట్రం పార్టీ షాహి పరివార్‌కు ఎటిఎంగా మారిపోతుంది. మహారాష్ట్ర ఎన్నికల కోసం (కాంగ్రెస్ పాలిత) కర్నాటకలోని మద్యం వ్యాపారుల నుంచి రూ. 700 కోట్లు బలవంతంగా వసూలు చేశారు.తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఆ షాహీ పరివార్ ఎటిఎంలుగా మారాయి' అని మోడీ ఆరోపించారు. (మహారాష్ట్రలోని అధికార కూటమి) మహాయుతి మహిళల భద్రత, ఉద్యోగావకాశాలు, లడ్కీ బహిన్ యోజన విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, కాంగ్రెస్, శివసేన (యుబిటి), శరద్ పవార్‌కు చెందిన ఎన్‌సిపి (ఎస్‌పి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) 'అవినీతి పత్రం'తో వచ్చిందని ఆయన పేర్కొన్నారు. 'ఎంవిఎ అంటే అవినీతి, టోకెన్ డబ్బు, బదలీ నియామక వ్యాపారం అనేదని మొత్తం దేశానికి తెలుసు' అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్‌ను ప్రధాని మరింతగా తూర్పారపడుతూ, పార్టీ షాహీ పరివార్ ఎన్నడైనా బాబాసాహెబ్ అంబేద్కర్ 'పంచ్‌తీర్థ్'ను సందర్శించారా అని తాను సవాల్ చేస్తున్నానని చెప్పారు.మధ్య ప్రదేశ్‌లోని మ్హౌలోని అంబేద్కర్ జన్మస్థలం, యుకెలో ఆయన చదువుకున్నప్పుడు లండన్‌లో ఆయన బస చేసిన ప్రదేశం, నాగ్‌పూర్‌లో ఆయన బౌద్ధమతం స్వీకరించిన దీక్ష భూమి, ఢిల్లీలోని ఆయన 'మహాపరినిర్వాణ్ స్థల్', ముంబయిలోని 'చైత్య భూమి'ని ఉద్దేశించి మోడీ 'పంచ్‌తీర్థ్' పదం ప్రస్తావించారు. 'బాబాసాహెబ్ దళితుడు కనుక, రాజ్యాంగం రూపకల్పన ఘనత ఆయనకు దక్కినందున ఆయనను వారు ద్వేషిస్తారు. బాబాసాహెబ్ నాకు, బిజెపి, నా ప్రభుత్వానికి ఒక స్ఫూర్తిదాత. ఆయన వారసత్వ సంపదకు సంబంధించిన ప్రదేశాలను మా ప్రభుత్వం అభివృద్ధి చేసింది. మా యుపిఐకి భీమ్ యుపిఐ అని నామకరణం చేశాను' అని మోడీ తెలియజేశారు. కులాలు, మతాలను పరస్పరం వైరి వర్గాలుగా మార్చడం, దళితులు, వెనుకబడిన వర్గాలు సమైక్యం కాకుండా నిరోధించడం కాంగ్రెస్ గేమ్ ప్లాన్ అని, అయితే, 'ఏక్ హై తో సేఫ్ హై' (మనం ఐక్యమైతే భద్రంతా ఉంటాం) అనే మంత్రాన్ని అనుసరించి హర్యానా ప్రజలు ఆ కుట్రను భగ్నం చేశారని మోడీ అన్నారు. దేశం దుర్బలంగా ఉంటేనే తాను పటిష్ఠం కాగలనని కాంగ్రెస్‌కు తెలుసు అని ఆయన పేర్కొన్నారు. గడచిన రెండు విడతలలో తన ప్రభుత్వం నాలుగు కోట్ల మంది పేద ప్రజలకు ఇళ్లు సమకూర్చగలిగిందని, మరి మూడు కోట్ల ఇళ్లు నిర్మించనున్నదని మోడీ తెలిపారు, తన మూడవ విడతలో మహారాష్ట్రలోని వాధవాన్ రేవుతో సహా అనేక లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని, అది పూర్తి అయితే దేశంలోనే అతి పెద్దది అవుతుందని ప్రధాని మోడీ చెప్పారు.

## మల్లారెడ్డికి మరిన్ని చిక్కులు

కొలవనిస్తామంటూ స్థానికులు తేల్చి చెప్పారు.దీంతో కొద్దిసేపు ఆ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. బహదూర్ పల్లికి చెందిన పిట్ల వీరయ్య అనే వ్యక్తికి 641, 642, 643, 644 సర్వే నెంబర్‌లలో ఏడెకరాల తొమ్మిది గుంటల స్థలం ఉండేదని బాధితులు తెలిపారు. పిట్ల వీరయ్యకు ఇద్దరు భార్యలు.. మొదటి భార్యకు ఇద్దరు కొడుకులు, రెండో భార్యకు ఓ కొడుకు ఉన్నారని చెప్పారు. ఏడెకరాల తొమ్మిది గుంటల స్థలాన్ని ముగ్గురు కొడుకులు సమానంగా పంచుకోవాలని వీలునామా సైతం రాసుకున్నారని.. అయితే 1970లో 641 సర్వే నెంబర్‌లోని రెండెకరాలను మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే మల్లారెడ్డికి పిట్ల వీరయ్య మొదటి భార్య కొడుకులు పిట్ల చంద్రయ్య, పిట్ల నరసింహులు అమ్మేసినట్టు వివరించారు.అయితే 642, 643, 644 సర్వే నెంబర్‌లలో ఉన్న మిగతా ఐదెకరాలను కూడా మల్లారెడ్డి కబ్జా చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై కోర్టులో పిటిషన్ వేశామని, సర్వే చేయించుకొని ఎవరి స్థలాన్ని వారు తీసుకోవాలని కోర్టు ఉత్తర్వులు సైతం ఇచ్చిందని బాధితుడు పిట్ల యాదగిరి తరఫు అడ్వకేట్ రమణ తెలిపారు.ఇరు వర్గాల వారికి కోర్టు ఆర్డర్స్ ఇస్తేనే సర్వే చేసేందుకు అనుమతి ఇస్తామంటూ స్థానికులు బాధితులను అడ్డుకున్నారు. ఒక వర్గానికే కోర్టు ఆర్డర్స్ ఇవ్వడం వల్లే సర్వేను అడ్డుకుంటున్నామని పేర్కొన్నారు.దీంతో కోర్టు ఆర్డర్‌తోనే మళ్లీ వచ్చి సర్వే చేస్తామని బాధితులు స్పష్టం చేశారు.మొత్తంగా ఓ పక్క ఈడీ నోటీసులు.. మరోపక్క మల్లారెడ్డి యూనివర్సిటీలో తమకు ఐదెకరాల స్థలం ఉందంటూ బాధితులు ఆందోళనకు దిగడంతో మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

## దేశంలోనే మొదటి సీ ప్లేన్

ఈ సీ ప్లేన్‌లో విజయవాడ నుంచి శ్రీశైలం వరకు ఎగరనుంది. దాదాపు 150 కిలోమీటర్ల దూరాన్ని 1,500 అడుగుల ఎత్తులో ప్రయాణించాల్సి ఉంటుంది. అంతకు మించిన ఎత్తులో ఎగిరే సామర్థ్యం ఉన్నప్పటికీ ప్రకృతి అందాలు పర్యాటకులకు తెలియజేసేందుకు తక్కువ ఎత్తులో దీన్ని నడుపుతున్నారు. విజయవాడ నుంచి శ్రీశైలం వెళ్లడానికి సీ ప్లేన్‌లో వెళ్లడానికి కేవలం 20 నిమిషాలే పడుతుంది. అయితే టేకాఫ్, ల్యాండింగ్ చేయడనికి మాత్రం మరో 10 నిమిషాల టైం తీసుకుంటారు. మొత్తంగా ఈ జర్నీ 30 నిమిషాలు ఉంటుంది. ఇప్పుడు విజయవాడలోని పున్నమి ఘాట్ లోని జలాల్లో టేకాఫ్ అయి శ్రీశైలంలో జలాల్లో ల్యాండ్ అవుతుంది. మళ్లీ అక్కడ టేకాఫ్ అయిన తర్వాత పున్నమిఘాట్‌లో ల్యాండ్ అవుతుంది. ఈ ప్లేన్ ల్యాండింగ్, టేకాఫ్ కోసం నీటిపై ప్రత్యేకంగా జెట్టీలను సిద్ధం చేశారు. సీ ప్లేన్ ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఇతర మంత్రులు, అధికారులు ఇందులోనే శ్రీశైలం వెళ్తున్నారు. శ్రీశైలానికి చేరుకున్న తర్వాత అక్కడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జునస్వామిని సందర్శించి తిరిగి అదే ప్లేన్‌లో విజయవాడ చేరుకుంటారు. దేశవ్యాప్తంగా ఇలాంటి సీప్లేన్ అందుబాటులోకి తీసుకురావాలని ఎప్పటి నుంచో కేంద్రం ఆలోచిస్తోంది. ముందుగా ప్రయోగాత్మకంగా ప్రకాశం బ్యారేజిలో మొదలు పెట్టారు. ఇక్కడ ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటిని సవరించి మరో ఏడు ప్రాంతాల్లో ఇలాంటి ప్లేన్‌లను అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నారు. ప్రకాశం బ్యారేజ్, అరకులోయ, లంబసింగి, రుషికొండ, కాకినాడ, కోనసీమ, శ్రీశైలం, గండికోట, తిరుపతి వంటి సుందరమైన ప్రదేశాలను కూడా కవర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తోంది. పర్యాటకులను ఆకర్షించడం, ఈ సుందరమైన ప్రదేశాలకు సులభంగా చేరుకునేలా ప్రయాణం సౌకర్యవంతం చేయాలని చూస్తోంది. హైదరాబాద్‌శ్రీశైలం మార్గం సహా వివిధ ప్రాంతాలకు సీప్లేన్‌లను నడపడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు జరుపుతోంది. విజయవాడ నుంచి శ్రీశైలం మధ్య నడిచే సీప్లేన్ టికెట్ల రేట్లు ఇంకా నిర్ణయించలేదు. అందరికీ అందుబాటులో ఉండేలా ఆలోచన చేస్తున్నారు. దీని కోసం కేంద్రంతో రాష్ట్రం చర్చలు జరుపుతోంది. ఒకరి సీప్లేన్ ప్రారంభమైతే అందుకు అయ్యే ఖర్చులు, ఇతర విషయాలు బేరీజు వేసుకొని టికెట్లు ఖరారు చేయనున్నారు.

# సీఎం టార్గెట్‌గా కేసీఆర్..

## సంచలన కామెంట్స్...

**బీఆర్ఎస్ నేతలు హైరానా కావాల్సిన అవసరం లేదు పార్టీ క్యాడర్‌లో జోష్ నింపే ప్రయత్నం చేసిన కెసిఆర్ చాలా గ్యాప్ తరువాత పార్టీ కార్యకర్తలతో మాట్లాడిన గులాబీ దళపతి కేసీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో మాట్లాడిన కేసీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి తనదైన శైలిలో కామెంట్స్ చేశారు.**



✍ జయభేరి, సిద్దిపేట, నవంబర్ 09 :

కొత్త ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు పూర్తయ్యిందని.. ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని గులాబీ బాస్ కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు హైరానా కావాల్సిన అవసరం లేదన్నారు. పార్టీపై ప్రజలు చాలా విశ్వాసంతో ఉన్నారన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారు.పాలన అంటే ఒట్టి మాటలతో నడిచేది కాదన్నారు కేసీఆర్. అధికారంలోకి రాగానే వాణ్ణి లోపల వేయాలి.. వీన్ని లోపల వేయాలని బీఆర్ఎస్ చూడదన్నారు. 'ప్రభుత్వం అంటే అందరినీ కాపాడాలి. సమసమాజ నిర్మాణం చేయాలి. పది మందికి లాభం చేయాలి. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ఎలా మాట్లాడుతున్నారో.. ఏం చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారు' అని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై కేసీఆర్ మండిపడ్డారు. అది చేస్తాం.. ఇది చేస్తామని పిచ్చి మాటలు తమకు రావా? అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది సేవ చేయడానికా? లేక మాటలతో కాలయాపన చేయడానికా? అని కాంగ్రెస్ ప్రభుత్వం తీరును తూర్పారబట్టారు. తాము తమ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల కంటే 90 శాతం ఎక్కువే అమలు చేశామని కేసీఆర్ గుర్తు చేశారు. అడగడని పథకాలు కూడా అమలు చేశామన్నారు.వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో వందశాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని కేసీఆర్ ఉద్ఘాటించారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టిన భయపడాల్సిన పని లేదని పార్టీ శ్రేణులకు భరోసారి ఇచ్చారు గులాబీ దళపతి. అరెస్టులకు, కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. లీగల్‌గా పోరాడుదామని పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అందరూ కష్టపడి పని చేయాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారా

> **ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ఎలా మాట్లాడుతున్నారో.. ఏం చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారు' అని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై కేసీఆర్ మండిపడ్డారు. అది చేస్తాం.. ఇది చేస్తామని పిచ్చి మాటలు తమకు రావా? అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది సేవ చేయడానికా? లేక మాటలతో కాలయాపన చేయడానికా? అని కాంగ్రెస్ ప్రభుత్వం తీరును తూర్పారబట్టారు. తాము తమ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల కంటే 90 శాతం ఎక్కువే అమలు చేశామని కేసీఆర్ గుర్తు చేశారు. అడగడని పథకాలు కూడా అమలు చేశామన్నారు.వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో వందశాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని కేసీఆర్ ఉద్ఘాటించారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టిన భయపడాల్సిన పని లేదని పార్టీ శ్రేణులకు భరోసారి ఇచ్చారు గులాబీ దళపతి. అరెస్టులకు, కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. లీగల్‌గా పోరాడుదామని పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.**

యన. కాగా, శనివారం నాడు పలు పార్టీలకు చెందిన నాయకులు కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రసంగించిన కేసీఆర్.. ఇలా హాట్ కామెంట్స్ చేశారు.తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత కేసీఆర్ పూర్తిగా సైలెంట్ అయిపోయారు. పూర్తిస్థాయి ఫలితాలు వెలువడక ముందే.. ఎలక్షన్ రిజల్ట్స్ ట్రెండ్స్ చూసి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిపోయారు కేసీఆర్. ఆ తరువాత ఇంట్లో పడిపోవడం, ఆస్పత్రిలో ఆపరేషన్, విశ్రాంతి కారణంగా కొన్ని నెలలు ఆయన ప్రజలకు దూరంగా ఉన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ తరఫున ప్రచారం నిర్వహించారు. ఆ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కు ఒక్క సీటు రాకపోవడంతో తీవ్ర నైరాశ్యానికి గురయ్యారు కేసీఆర్. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఒక రోజు సమావేశానికి హాజరైన కేసీఆర్.. ఆ తరువాత మళ్లీ జాడ లేకుండా పోయారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ప్రజా క్షేత్రంలోకి వచ్చింది లేదు. వచ్చినా మాట్లాడింది లేదు. కేసీఆర్ తన వ్యవసాయ క్షేత్రంలోనే ఉంటూ.. పార్టీ ముఖ్యనేతలు వచ్చినప్పుడు కలుస్తూ.. వారికి కీలక సూచనలు చేస్తున్నారు. దాదాపు 5 నెలల తరువాత కేసీఆర్ మళ్లీ తన నోరు విప్పి.. పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ విధానాలను తప్పుపడుతూ.. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనంటూ తన పార్టీ క్యాడర్‌లో జోష్ నింపే ప్రయత్నం చేశారు.

## రేవంత్ రెడ్డి బూతుల సీఎం

హరీష్‌రావు మాట్లాడుతూ.. మొద్దు నిద్రపోతున్న కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి రైతు రుణమాఫీ చేసేందుకు ఈ రైతు దీక్షను సునీత లక్ష్మారెడ్డి ఏర్పాటు చేశారు. నెల రోజులు దాటిన రైతుల వడ్లను కొనడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైంది. పంట చేతికి వచ్చిన రైతుబంధు ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతను చూపేందుకు ఈ రైతు దీక్ష. ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా ఎవరు అడగకపోయినా రైతుల కోసం రైతుబంధు పెట్టింది కేసీఆర్. ఎకరానికి పదివేల రూపాయలు ఇచ్చి, రైతులకు ఐదు లక్షల రూపాయల రైతు బీమా అందించిన కేసీఆర్. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చింది మన కేసీఆర్. రైతుల పంటను గింజ లేకుండా కొన్నది మన కేసీఆర్. రైతులకు నీటి తీరువ లేకుండా చేసింది కేసీఆర్. అందుకే కెసిఆర్ ని రైతుల సీఎం అని కొనియాడారు. బూతుల సీఎంగా చరిత్రలో నిలిచాడు రేవంత్ రెడ్డి. కెసిఆర్ రైతుల సీఎం అయితే రేవంత్ రెడ్డి బూతుల సీఎం. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో తెలంగాణలో ఆరు హామీలు అమలు చేశామని చెప్పుకుంటున్నారు. మహిళలకు 2500 రూపాయలు ఎగపెట్టింది కాంగ్రెస్ పార్టీ. 2 లక్షల రుణమాఫీ రైతులకు చేశారా. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు ఇచ్చారా. 4000 పెన్షన్ ఇస్తామన్నారు ఇచ్చారా. అన్ని హామీలు ఎగపెట్టి తెలంగాణ ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేశామని చెప్పుకోవడం దుర్మార్గం. దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి రైతు రుణమాఫీ చేస్తానని మోసం చేసింది రేవంత్ రెడ్డి. ఏడుపాయల అమ్మవారి మీద ఒట్టు పెట్టి మెదక్ చర్చి మీద ఒట్టు పెట్టి రైతులనే కాదు దేవుళ్లను కూడా మోసం చేసిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి వచ్చినంక గ్యారెంటీకి బాండ్ పేపర్ కు విలువ లేకుండా పోయింది. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి గ్యారెంటీ అనే పదానికి విలువ తీసింది కాంగ్రెస్ పార్టీ. ఈ సగం రుణమాఫీ కూడా బిఆర్ఎస్ పార్టీ కొట్లాడుతూనే జరిగింది. డిసెంబర్ 9 అన్నరు కాలేదు, పంద్రాగస్టు కు రుణమాఫీ చేస్తారని దేవుళ్ళ మీద ఒట్టు పెట్టిండు కాలేదు. నిన్న పుట్టినరోజు సందర్భంగా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దగ్గర తప్పైన ఒప్పుకుంటాడేమో అనుకున్నా. ఆ దేవుని దగ్గరికి పోయి మళ్లీ ప్రజలను మోసం చేసే విధంగానే ప్రవర్తించాడు. పంద్రాగస్టు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అని సవాలు చేసి పూర్తి రుణమాఫీ చేయకుండా పారిపోయిండు రేవంత్ రెడ్డి. వాయిదాలు మీద వాయిదాలు పెట్టి వాయిదాల ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం మారింది. హరీష్‌రావు మూసి పాదయాత్ర చేయమని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. మూసిల ఇండ్లు కూలగొట్టింది ఎక్కడ, నువ్వు పాదయాత్ర చేసింది ఎక్కడ. ఎక్కడైతే మూసిలో ఇల్లు కూలగొట్టావు అక్కడ నుంచి పాదయాత్ర చేద్దాం రా రేవంత్ రెడ్డి. 66 ఏండ్ల కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీల పుణ్యమే మూసి కాలుష్యం. 3800 కోట్లు ఖర్చుపెట్టి మూసి పునర్జీవం ప్రారంభించారు కేసీఆర్.కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీలో పుణ్యమే నల్గొండ ఫ్లోరోసిస్.ఆంధ్ర బాబుల బ్యాగులు మోసిన రేవంత్ రెడ్డికి కెసిఆర్, తెలంగాణ విలువ ఏం తెలుసని అన్నారు.

# ఏపీలో మరో దారుణం..

## రెచ్చిపోయిన కామాంధులు

- బాలికపై మూడ్రోజుల క్రితం లైంగిక దాడి
- స్థానిక పోలీసులను ఆశ్రయించిన చిన్నారి తల్లిదండ్రులు
- లైంగిక దాడి జరిగి మూడ్రోజులు గడిచినా ఇంతవరకూ కేసు నమోదు కాని వైనం
- బాలిక ఇప్పుడు మాట్లాడలేని పరిస్థితిలో బాలిక
- ఒంగోలు రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స
- మాజీ మంత్రి ఆదిమూలపు సురేశ్ ఆగ్రహం
- ఏపీలో వరస అత్యాచార ఘటనలు రాజకీయ తీవ్ర దుమారం



✍ జయభేరి, ప్రకాశం, నవంబర్ 9 :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరస అత్యాచార, హత్యాచార ఘటనలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. గడిచిన రెండు నెలలు వ్యవధిలోనే మహిళలు, చిన్నారులపై పదుల సంఖ్యలో లైంగిక దాడులు జరిగాయి. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత ఘటనలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆడవారిపై అఘాయిత్యాలకు తెగబడితే ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా కఠిన శిక్షలు విధిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం స్వయంగా ప్రకటన చేశారు.ఈ మేరకు కఠిన చర్యలు సైతం తీసుకుంటున్నారు. అయినప్పటికీ వారానికో ఘటన వెలుగు చూస్తూ ఆందోళనకు గురి చేస్తోంది. అత్యాచారాలకు పాల్పడుతూ కామాంధులు పోలీసులకే సవాల్ విసురుతున్నారు. తాజాగా అలాంటి ఘటనే ఒకటి ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై మూడ్రోజుల క్రితం లైంగిక దాడి జరిగింది. ప్రస్తుతం చిన్నారి ఒంగోలు రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. అయితే బాలిక ఇప్పుడు మాట్లాడలేని పరిస్థితిలో ఉంది. ఘటనపై చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులను ఆశ్రయించారు.పోలీసుల ఫిర్యాదులో పాఠశాల ఉపాధ్యాయుడిపై చిన్నారి తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు. మరోవైపు బాధిత కుటుంబాన్ని ఒంగోలు రిమ్స్ ఆస్పత్రి వద్దకు చేరుకుని మాజీ మంత్రి ఆదిమూలపు సురేశ్ పరామర్శించారు. ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. లైంగిక దాడి జరిగి మూడ్రోజులు గడిచినా ఇంతవరకూ కేసు నమోదు కాకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసి త్వరగా విచారణ చేపట్టాలని బాధిత కుటుంబీకులు కోరుతున్నారు. తమ కుమార్తెపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని వేడుకుంటున్నారు. ఇటీవల ఏపీలో జరుగుతున్న వరస అత్యాచార ఘటనలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి.

# జనాలను కాపాడాల్సింది పోయి.. భయపెడతారా?

- రౌడీ పంచాయితీలు చేయడం మాకూ తెలుసు....!
- మేం ప్రశ్నిస్తే కర్రు తీసి వాత పెట్టినతా పని ఐతది..!
- ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైంది...!
- ముందుంది మొసళ్ల పండగ....
- అధికారం ఇచ్చింది కూల్చడానికి కాదు..
- మేం అరెస్టులకు భయపడం రేవంత్..!
- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం
- హాట్ కామెంట్స్ చేసిన మాజీ సిఎం..
- పాలకుర్తి నియోజకవర్గ సమావేశంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 09 :**

అరెస్టులకు భయపడబోమని, రౌడీ పంచాయితీలు చేయడం మాకూ తెలుసని.. మళ్లీ బీఆర్ఎస్సే అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 శాతం విజయం సాధిస్తామన్నారు.

శనివారం పాలకుర్తి నియోజకవర్గ నేతలతో సిద్దిపేట జిల్లా మార్కుక్ ఎర్రవెల్లిలోని తన నివాసంలో కేసీఆర్ భేటీ అయ్యారు. సినిమా నిర్మాత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, సినీ ఆర్టిస్ట్ రవితేజ కేసీఆర్ సమక్షంలో తాజాగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

వచ్చే ఎన్నికల్లో 100 శాతం విజయం బీఆర్ఎస్ దే నని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం అంటే ప్రజలందర్నీ కాపాడాలని అన్నారు. సమాజాన్ని నిలబెట్టి నిర్మాణం చేయాలని.. అంతే తప్పా కూలగొడతామంటూ పిచ్చిగా మాట్లాడొద్దని సూచించారు. అధికారం ఇచ్చింది కూల్చడానికి కాదు.. నిర్మించడానికి అని తెలిపారు. మాకు మాటలు రావనుకుంటున్నారా..? ఇవాళ మొదలపెడితే రేపటి వరకు మాట్లాడతానని తెలిపారు. రౌడీ పంచాయితీలు చేయడం తమకు కూడా తెలుసని చెప్పారు. ప్రజలను కాపాడాల్సింది పోయి.. భయ పెడతారా? అని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజలు మీకు బాధ్యతను అప్పగించారు.. బాధ్యతాయుతంగా సేవ చేయాలని సూచించారు. అరెస్టులకు భయపడేది లేదని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ నాయకులు భయపడవద్దని.. మళ్లీ మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో 100 శాతం మనదే విజయమని కేడర్కు భరోసా నిచ్చారు. కొత్త ప్రభుత్వం వచ్చి 11 నెలలు గడిచి పోయిందన్నారు. ఏం కోల్పోయారో వారికి అర్థ మైందన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహా పలువురు కీలక నేతలు పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు ఉప్పల్ భగాయత్ లో ఏర్పాటు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ABVP) ఆధ్వర్యంలో డా.ఏఎస్ రావు నగర్ డివిజన్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వం డిగ్రీ కళాశాల మంజూరు చేయడం జరిగింది అని భగాయత్ లో ఏర్పాటు చేయాలనే కోరడం జరుగుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి ఉప్పల్ జోన్ కన్వీనర్ బుర్ర అఖిల్, BRS పార్టీ నాయకులు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపు

- యాక్సిడెంట్ లో అమ్మాయి కాలు నుజ్జు నుజ్జు



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 09 :**

గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన జూపల్లి మాధురి దంపతుల కూతురు చంద్రకళ గజ్వేల్ లో ల్యాబ్ టెక్నీషియన్ గా ట్రైనింగ్ చేస్తుంది ఇటీవల గజ్వేల్ నుండి రిమ్మానగూడ వెళ్తున్న సమయంలో తెలిసిన వాళ్ల బైక్ పైన వెళుతూ రిమ్మనగూడ దగ్గర రోడ్డు క్రాస్ చేస్తున్న సమయంలో వెనకాల నుండి వచ్చిన కారు బైకును ఢీకొట్టడం జరిగింది, బైకును బలంగా ఢీకొనడంతో అమ్మాయి కాలు నుజ్జు నుజ్జుగా మారి నడవలేని స్థితికి చేరుకుంది, కాలు నుజ్జు నుజ్జు అయి నరాలు చితికి పోయాయి, ప్రస్తుతం గజ్వేల్ యశస్వి హాస్పిటల్ లో ట్రీట్మెంట్ కొనసాగిస్తున్నారు ట్రీట్మెంట్ కొరకు దాదాపు 8 లక్షల వరకు ఖర్చు అవుతుంది. అని డాక్టర్లు అంటున్నారు,రెక్కాడితే కానీ, డొక్కాడని నిరుపేద కుటుంబానికి అండగా ఉండాలని చంద్రకళ వైద్య ఖర్చుల నిమిత్తం దాతలు ఎవరైనా ఉంటే సహాయం చేయాలని, చంద్రకళ తల్లి తండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు, మానవతా వాదులు వారిని ఆదుకోవాలని కోరుచున్నారు, కుటుంబ సభ్యుల ఫోన్ నంబర్ 6305733496 ఈ ఫోన్ నెంబర్లో గూగుల్ పే, గాని ఫోన్ పే కానీ , సహాయం చేయాలని,లేదా ప్రత్యక్షంగా హాస్పిటల్ కి వచ్చి ఆర్థిక సహాయం చేయగలరని వారు కోరుకుంటున్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

- తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్

**జయభేరి, మర్కూక్, నవంబర్ 09 :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన చిన్న బోయిని శ్రీరాములు మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ శనివారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు.వారితో పాటు తాజా మాజీ వార్డ్ మెంబర్ ప్రభాకర్,చెక్కలి బాల్ నర్సు,మ్యకాల శ్రీనివాస్,శివ,అశోక్,సాదుల్ల. బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ ఆశ్రమములో భోజనాలు ఏర్పాటు



**జయభేరి, దేవరకొండ :**

వడ్లకొండ మోహనకృష్ణ ధనమ్మ దంపతులు తమ పెళ్లిరోజు సందర్భంగా అంకం చంద్రమౌళి కార్యదర్శి పెన్షనర్స్ సంఘం వారి సలహా మేరకు దేవరకొండ మహాలక్ష్మి మహిళా వృద్ధుల ఆశ్రమంలో వృద్ధ మాతలకు మధ్యాహ్నం భోజనాలు, బిస్కెట్స్ అందజేసినారు. ఈ సందర్భంగా ఆశ్రమం అధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యారెడ్డి, ఉపాధ్యక్షురాలు గాజుల యాదమ్మ మాట్లాడుతూ దాతలు ఆశ్రమమునకు సహకారం అందజేయడం సంతోషాన్ని కలిగించింది అన్నారు. వృద్ధ మాతలు దాత దంపతులను శతమానం భవతి అని దీవించిన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం కేర్ టేకర్ జానకి కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అధికారిని

**జయభేరి, మేడ్చల్:**

రైతులకు ప్రభుత్వం ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2,320,సాధారణ రకానికి రూ.2300 చెల్లిస్తుందని జిల్లా వ్యవ సాయ అధికారి చంద్రకళ అన్నారు. శనివారం కీసర మండలంలోని వరి కొనుగొలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు తగిన సలహాలు, సూచనలు అందజేసారు. సన్నరకం వరికి ప్రభుత్వ మద్దతు ధరతో పాటు, బోనస్ గా ఐదు వందల రూపాయలు చెల్లిస్తున్నదని తెలిపారు. రైతులు వరి కోసాక తాలు, చెత్త లేకుండా చూసుకోవాలని, తేమ 17 శాతం ఉండేట్టట్లుగా చూసుకోవాలని ఆమె సూచించారు . రైతులకు ఎప్పుడు అందు బాటులోనే ఉంటామన్నారు. రైతులకు ప్రభుత్వం ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2,320, సాధారణ రకానికి రూ.2300 చెల్లిస్తుందని జిల్లా వ్యవ సాయ అధికారి చంద్రకళ అన్నారు.శనివారం కీసర మండలంలోని వరి కొనుగొలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు తగిన సలహాలు, సూచనలు అందజేసారు. సన్నరకం వరికి ప్రభుత్వ మద్దతు ధరతో పాటు, బోనస్ గా ఐదు వందల రూపాయలు చెల్లిస్తున్నదని తెలిపారు. రైతులు వరి కోసాక తాలు, చెత్త లేకుండా చూసుకోవాలని, తేమ 17 శాతం ఉండేట్టట్లుగా చూసుకోవాలని ఆమె సూచించారు .రైతులకు ఎప్పుడు అందుబాటులోనే ఉంటామన్నారు.

## క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

- ది నైబరహుడ్ కమ్యూనిటీలో క్రీడా పోటీలు ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్

**జయభేరి, మేడ్చల్ :**



క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిదిలోని ది నైబర్ హుడ్ గేటెడ్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 10వ వార్షిక క్రీడా పోటీలను ఎంపి ఈటల రాజేందర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ఉదయం లేచినప్పటినుంచి కెరీర్ కోసం ఉరుకుల పరుగులే. దీని వల్ల ఒత్తిడి సహజంగానే కలుగుతుంది. అయితే ఈ ఒత్తిడి నుండి బయట పడేందుకు ఇలాంటి క్రీడలు ఉపయోగపడతాయన్నారు. తను ఆరోగ్య ఉండటమే కాకుండా తన తోటి వారు కూడా ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో నైబర్ హుడ్ కమ్యూనిటీ వారు గత 10 సంవత్సరాలుగా ఇలాంటి క్రీడా పోటీలు చేపట్టడం మంచి ఆలోచన అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా భాజపా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్, కమ్యూనిటీ సభ్యులు మహేష్ రాజు, సందీప్, అభిషేక్, హేమా శంకర్, పాపారావు, శరద్దీ, బాబు రావు, రామ్ సుభ, కె.నాగరాజు, రవికాంత్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

**పండుగ వాతావరణంలో క్రీడా పోటీలు:- ఓరుగంటి వెంకటేశ్ యాదవ్**

ప్రతి ఒక్కరిలో క్రీడా స్ఫూర్తి నింపాలని ఉద్దేశంతో ది నైబర్ హుడ్ గేటెడ్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా రైమ్ అండ్ రిథమ్ పేరుతో రెండు నెలల పాటు మా కమ్యూనిటీలో అన్ని వయస్సుల వారితో క్రికెట్, స్విమింగ్, బాస్కెట్ బాల్, రన్నింగ్, బ్యాట్మింటన్ వంటి వివిధ క్రీడా పోటీలు చేపడుతున్నామని నిర్వాహకులు ఓరుగంటి వెంకటేష్ యాదవ్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ప్రతిఒక్కరు ఒత్తిడికి గురైతున్నారని అలాంటి ఒత్తిడిని తగ్గించాలనే ఉద్యేశంతో క్రీడా పోటీలు ఆనవాయితీగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని, నవంబర్, డిసెంబర్ నెలలో 45 రోజుల పాటు అన్ని వయస్సు వారికి క్రీడా పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఇలాంటి క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు వారిలో ఉన్న క్రీడా ప్రతిభ కూడా బయట పడుతుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## సన్ ఫ్లవర్ వేదిక్ స్కూల్ లో రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ టోర్నీ

**జయభేరి, మేడ్చల్ :**



మేడ్చల్ మండలం కండ్లకోయలోని సన్ ఫ్లవర్ వేదిక్ స్కూల్ లో 68వ రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ అండర్ 14 బాల, బాలికల టోర్నమెంట్ ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద లు మాట్లాడుతూ సోషల్ మీడియా, స్మార్ట్ ఫోన్ల పుణ్యమా అని విద్యార్థులకు క్రీడలపై మక్కువ తగ్గిందన్నారు. ఈ టోర్నమెంట్ లో రాష్ట్రం నుండి 10 జిల్లా టీంలు పాల్గొన్నాయని, ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన టీమ్ లు ఛత్తీస్ ఘడ్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులు గెలుపు ఓటములు సహజంగా తీసుకొని మరింత ముందుకు వెళ్లేందుకు శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ రాఘవరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, టోర్నమెంట్ హోస్ట్ డైరెక్టర్ సరిత కుమారి, ప్రిన్సిపల్ కల్పన, ఆర్గనైజర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్న : మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్

**జయభేరి, నవంబర్ 10:**



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అర్హులైన వారు వినియోగించుకోవాలని తూంకుంట మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్ సూచించారు. మున్సిపల్ పరిధి లోని 9వ వార్డుకు చెందిన ఎన్. సరస్వతికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 20 వేలు, పి. రాజు గౌడ కు 48 వేలు మంజూరు కాగా ఈ చెక్కులను మున్సిపల్ చైర్మన్ వారికి అందచేశారు. ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ సంజీవని లాంటిదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా అనంతుల ప్రశాంత్



**జయభేరి, కొండపాక, నవంబర్ 09:**

కొండపాక మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన రేపాక మల్లవ్వ (తెలుగుదేశం పరశురాములు తల్లి) అనారోగ్యంతో మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న అనంతుల ప్రశాంత్ మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం స్థానిక నాయకులచే అందజేశారు.

## అత్యవసర సమయంలో పోలీస్ సేవలు




**జయభేరి, గజ్వేల్, నవంబర్ 09 :**

అత్యవసర సమయాల్లో పోలీస్ సేవలను వినియోగించుకోవాలని ముఖ్యంగా స్త్రీలు తమకు ఏదైనా అపాయం జరిగిన వెంటనే షీ టీంను వినియోగించుకోవాలని గజ్వేల్ పోలీసులు తెలిపారు. గజ్వేల్ పట్టణం ఎడ్యుకేషన్ హబ్,ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మరియు పబ్లిక్ ఎక్కువగా తిరిగే ప్రదేశాలలో పార్క్ ప్రదేశాలలో పోలీస్ కమిషనర్ సిపి అనురాధ ఆదేశానుసారం షీటీమ్ నెంబర్, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్, డయల్ 100, నెంబర్ లను వాల్ పెయింటింగ్ వేశారు. ప్రజలు అత్యవసర, ఆపద సమయంలో పోలీసుల సేవలు వినియోగించుకోవాలని గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు తెలిపారు.

## లారీ ఢీకొని 15 గొర్రెలు మృతి

**జయభేరి, దేవరకొండ :**

లారీ ఢీకొని 15 గొర్రెలు మృతి చెందిన సంఘటన దేవరకొండ మండల పరిధిలో చోటుచేసుకుంది . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ మండల కేంద్రంలోని పడమటి పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటమ్మ శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో తన గొర్రెల మందను ఇంటికి తీసుకువెళ్లే సమయంలో కల్వకుర్తి నుండి దేవరకొండ వైపు వస్తున్న లారీ గొర్రెల మందపై ఎక్కడంతో 15 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయని తెలిపారు.






## గ్రంథాలయానికి ఆర్థిక సహాయం

**జయభేరి, పెద్ద అడిశర్లపల్లి :**

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాలను ఏర్పాటు చేసుకోవడం శుభసూచకమని దేవరకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ అన్నారు. తన తండ్రి కీర్తిశేషులు ముత్యాలు జ్ఞాపకార్థం పెద్ద అడిశర్లపల్లి మండలంలోని అజ్మపురం గ్రామ గ్రంథాలయానికి శనివారం 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు విశ్వసనీయమైన కంటెంట్ను అందించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.చిరిగిన చొక్కా నైనా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కో అనే సూక్తి గ్రంథాలయానికి సహాయానికి స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, వనం శ్రీనివాస్,తిప్పర్తి రుక్మా రెడ్డి, అవునూరి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ అదిరాల నగేష్ , ఇరగ దిండ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విష్ణు శివాలయంలో అన్నప్రసాదం

- అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించిన దాతలను సన్మానించిన : ఆలయ చైర్మన్




**జయభేరి, నవంబర్ 10:**

మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామ పరిధిలోని పురాతనమైన అక్కన్న, మాదన్నల నాటి శ్రీ విష్ణు, శివాలయంలో శనివారం స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయితే లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన గొంది నాగులు పద్మ గారి మనుమరాలు లేఖ్య శ్రీ అన్నప్రసనాన్ని పురస్కరించుకొని మరియు మూడుచింతలపల్లి గ్రామానికి చెందిన బండ కుమారస్వామి శ్రీ దివ్య దంపతుల కుమారుడు శ్రీ వేదాంత్ కృష్ణ జన్మదినం సందర్భంగా ఇరు కుటుంబ సభ్యులు కలసి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కాగా అన్నదానం నిర్వహించిన దాతలను దేవాలయ చైర్మన్ ఆడెపు ఉమామహేశ్వరీ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

## విజ్ఞాన భారతి పాఠశాలలో 68వ రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు ప్రారంభం

- విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి - జిల్లా విద్యాధికారి విజయకుమారి



**జయభేరి, నవంబర్ 9:**

విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి కలిగి ఉండాలని మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయకుమారి సూచించారు. మేడ్చల్ జిల్లా తూంకుంట లోని విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 68వ స్టేట్ లెవల్ చెస్ కాంపిటిషన్ పోటీలను ఆమె ప్రారంభించారు. కాగా ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం లోని ఉమ్మడి 10 జిల్లాల నుంచి సుమారు 200 ల మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఈ సందర్భంగా వారు సూచించారు. కాగా ఈ పోటీల్లో గెలుపొందిన వారు జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోనె హన్మంత్ రెడ్డి , మండల విద్యాధికారి వసంత కుమారి, ఎస్ గిఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిష్టయ్య, ఫిజికల్ డైరెక్టర్ సత్తిరెడ్డి, జ్యోతి, గోనె కవిత, మదన్ మోహన్ రెడ్డి, మురళీ కృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ జంగారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వంశీ, ప్రధానోపాధ్యాయురాలు గోనె సంగీత, పి ఈ టీ ప్రశాంత్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**జయభేరి, పరకాల, నవంబర్ 08:**

హనుమకొండలోని సర్క్యూట్ హౌస్ రోడ్డులోని మిలీనియం ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ పెరుమండ్ల శాలిని రామకృష్ణ దంపతుల కూతురు రైనారాయ్ నూతన వస్త్రధారణ, కుమారుడు శ్రేయన్స్ రాయ్ దోతి కట్టుట కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించి, దీవించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి. వారితోపాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని, పరకాల, నడికూడా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి శనిగరపు సాంబయ్య, నియోజవర్గం పరిధిలోని ఆత్మకూరు, దామెర, సంగెం, గీసుకొండ మండలాల అధ్యక్షులు బిక్షపతి, ప్రేమ్ కుమార్, రాజ్ కుమార్, రాజు కాంగ్రెస్ నాయకులు శనిగరపు రాజు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సర్వేలో తప్పులు జరగొద్దు

- అలియాబాద్ లో సర్వేను పరిశీలించిన కలెక్టర్ గౌతమ్



**జయభేరి, నవంబర్ 9:**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సభ్యుల వివరాలను జాగ్రత్తగా పూరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఎన్యూమరేటర్లకు సూచించారు. శనివారం నుండి ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శామీర్ పేట మండలం అలియాబాద్ లో ఎన్యూమరేటర్లు పూరించిన ప్రోఫార్మలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు పూరించిన ప్రోఫార్మ క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం నిర్దేశించిన చోట పుస్తకంలో ఇచ్చిన విధంగా కోడింగ్ లను నింపాలని సూచించారు. ప్రతి కుటుంబ సభ్యుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలనీ ఎంపిడివో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మమతాబాయి, ఎంపీఓ వినూత్న, కార్యదర్శులు , శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్,సూపర్ వైజర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్

- నూతనంగా నిర్మిస్తున్న తహశీల్దారు కార్యాలయ భవన పనుల పరిశీలన
- పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశం



**జయభేరి, నవంబర్ 9 :**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం జగన్ గూడలో ఎన్యుమరేటర్లు ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టారు . ఇందులో భాగంగా కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారు. కాగా ఈ సర్వేను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి పరిశీలించి. ఎ కోడ్ ను ఎలా గుర్తిస్తున్నారు అన్ని అన్నారు, ప్రభుత్వం ప్రారంభించిన కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. అదేవిధంగా మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఎంసి పల్లిలో నూతనంగా నిర్మిస్తున్న తహశీల్దార్ కార్యాలయ నూతన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ నాగజ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**జయభేరి, పరకాల, నవంబర్ 8:**

పరకాల మండలం మల్లక్కపేట తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల & కళాశాలను శనివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవలే పాఠశాల అభివృద్ధికి 21 లక్షల 50 వేల రూపాయల నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది అయినా ఇంకా నిర్మాణ పనులు మొదలు కాకపోవడంతో అధికారులపై ఎమ్మెల్యే అగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే నెలలో పాఠశాలను మళ్ళీ సందర్శిస్తానని ఆ లోపు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టల్స్, గురుకుల పాఠశాలల్లో డైట్ & కాస్మోటిక్ చార్జీలను పెంపుదల చేసిందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు, మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం, ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. అలాగే స్కూల్ పిల్లల్ని ఉచితంగా పర్యాటక ప్రదేశాలకు తీసుకెళ్ళేందుకు ఉద్దేశించిన తెలంగాణ దర్శిని కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్య అందుతుందని విద్యార్థులు సామర్థ్యాలను మెరుగుపరుచుకుని తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

## పెండింగ్ స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

- కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి 1000 కోట్లు కేటాయించాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి




**జయభేరి, పరకాల, నవంబర్ 8:**

హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం స్థానిక రామ్ నగర్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు స్టాలిన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఓయూ పరిశోధక విద్యార్థి ఆర్ ఎల్ మూర్తి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం పేరు మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతున్న విద్యారంగ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో ద్వంసమైన విద్యారంగాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిరక్షించే చర్యలు కనబడుట లేదని అన్నారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్యా వరకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుమీద లక్షల రూపాయలు వసూలు చేస్తుంటే కూడా ఈ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో సుమారుగా 8000 కోట్ల పైన పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు ఉన్నాయని ముఖ్యమంత్రి బకాయిలను క్లియర్ చేస్తామని చెప్పి కూడా మాట మరిచారని అన్నారు. ముఖ్యంగా గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ సంఘటనలు వరుసగా జరుగుతున్నాయని విద్యార్థులు చనిపోయిన కూడా ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. గురుకులాలు మంత్రులు ఎమ్మెల్యేలు ఇప్పటికీ సందర్శించడం లేదని అన్నారు. గురుకులాలకు అద్దె చెల్లించకపోవడంతో యాజమాన్యాలు విద్యాసంస్థకు తాళం వేసే పరిస్థితి దాపురించిందని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి ఉన్నత విద్య కేంద్రాలైన కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరినారు. అదేవిధంగా ప్రభుత్వం విద్యారంగాన్ని పరిరక్షించే దిశగా ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు విద్యార్థి సంఘాలుతో చర్చించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, పరిమళ అనూష, జస్వంత్ జిల్లా కమిటీ సభ్యులు బొచ్చు ఈశ్వర్ బొజ్జ హేమంత్ ఎండి ఇస్మాయిల్ సిద్ధార్థ అరుణ్ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రధాన రహదారుల మరమ్మత్తుల పనులు

- పరిశీలించిన ఆర్ అండ్ బి ఏఈఈ లలిత


**జయభేరి, పరవాడ:**

ఇటీవలే రహదారుల మరమ్మతులు చేపట్టేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు పరవాడలో శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిన విషయమే రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం నునపర్తి జంక్షన్ నుండి ఊటగడ్డ జంక్షన్ వరకు సుమారు ఒక్కోటి 42 లక్షలు నిధులు వెచ్చించి మూడు కిలో మీటర్ల రోడ్డును నిర్మిస్తున్నామని అలాగే ఎలమంచిలి నియోజకవర్గం వెంకటాపురం జంక్షన్ నుండి గొర్లి ధర్మవరం జంక్షన్ వరకు 1.80 కిలోమీటర్లు రోడ్డును నిర్మిస్తున్నామని ఆర్ అండ్ బి శాఖ ఏ ఈ లలిత కుమారి తెలిపారు.. ఈ రహదారి పనులు కూడా చకచగా జరుగుతున్నాయని పేర్కొన్నారు..ఈ రహదారి పనులను శనివారం ఆర్ అండ్ బి ఏ ఈ లలిత కుమారి సందర్శించారు.ఎప్పటినుండో గుంటలుగా ఉన్న రహదాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రహదాలన్నీ నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**జయభేరి, పరకాల, నవంబర్ 08:**

పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో ODCMS ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, కొనుగోలుకేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఏ గ్రేడ్కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు. నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, లారీలలో మిల్లుల కు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలనీ సూచించారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.

# గ్రామ వాలంటరీ2.0 లుగా సచివాలయం ఉద్యోగులు

■ సచివాలయాలకు చేరిన ప్రభుత్వ తాజా ఆదేశాలు

**జయభేరి, పరవాడ:**

ఏపీ ప్రభుత్వం వరుసగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. పాలనా పరంగా కొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ప్రతీ కుటుంబానికి సంబంధించి సర్వే చేయించాలని డిసైడ్ అయింది. ఈ మేరకు ప్రతీ ఇంటికి జయో ట్యాగింగ్ తప్పనిసరి చేసింది. సర్వే ఆధారంగా డేట్ బేస్ నమోదు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తాజాగా వార్డు, గ్రామ సచివాలయాలకు ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది.రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబాల సర్వే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వైసీపీ అధికారంలో ఉన్న కాలంలో గ్రామ వలంటీర్ల ద్వారా హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ నిర్వహించారు.

ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏకంగా సచివాలయం ఉద్యోగులు చే ఆయా ఇళ్లను జియో మ్యాపింగ్ చేయడంతో పాటు కుటుంబంలోని వారి వివరాలను కూడా సర్వే ఆధారంగా డేటా బేస్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా ఈ సర్వేకు సంబంధించి మార్గదర్శకాలు ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

వీటితో పాటుగా నిరుద్యోగ భృతికి అర్హులను గుర్తించడంతో పాటు పలు సంక్షేమ పథకాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టేలా ప్రణాళికలు సిద్దం చేస్తుంది.




ఇందుకు అనుగుణంగానే ఇప్పుడు ఈ సర్వే ప్రారంభిస్తున్నట్లు సమాచారం. సంక్షేమ పథకాల లబ్ధిదారులు అర్హత ఉన్న వారి వాస్తవ సంఖ్య పైన స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ కుటుంబ సర్వే బాధ్యతలను గత ప్రభుత్వం వాలంటీర్లకు అప్పగించగా ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వం వార్డు, గ్రామ సచివాలయ ఉద్యోగులకు అప్పగించింది. జనవరి లోగా ఈ సర్వే పూర్తి చేసే ఛాన్స్ ఉంది.దీంతో గ్రామ వాలంటీరి 2.0 లుగా సచివాలయం ఉద్యోగులు మారారని అభిప్రాయాలు వ్యక్తం అవ్వుతున్నాయి.గ్రామ,వార్డు వాలంటీర్ల విషయంలో ప్రభుత్వ నిర్ణయం ఏంటనేది ఇంకా సస్పెన్స్ గానే కనిపిస్తోంది.



## ఇంటింటి సర్వేలో అదనపు కలెక్టర్

**జయభేరి, ఘట్కేసర్ :**

పోచారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ గుడలో ఇంటింటి సర్వేను పరిశీలించిన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఐఎఎస్. శనివారం పోచారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ గుడలో ఇంటింటి సర్వేలో భాగంగా చెరుకు సంధ్య బాల్రాజ్ ఇంటి వద్ద నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించరు. ప్రతి ఒక్కరూ ఈసర్వేలో అధికారులకు సహకరించాలని కొరరు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కమీషనర్ వీరా రెడ్డి, మేనేజర్ అంజన్ రెడ్డి, కౌన్సిలర్ గొంగల్లా మహేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి, ఎమ్యూనెటర్ హైమ వతి తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి సమస్యలు ఉన్న దృష్టికి తీసుకు రావాలి




**జయభేరి, ఘట్కేసర్ :**

పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగుడాలో విలీన గ్రామాల దదపు 178 మంది పారిశుధ్య కార్మికులకు గ్లౌజులు పంజాలు, చీపర్లు, మాస్క్ లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. శనివారం పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగుడాలో మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డితో కలిసి విలీన గ్రామాలైన వెంకటాపురం చౌదరిగుడా కొర్రెముల కాచవాని సింగారం ప్రతాప సింగారం మొత్తం 178 మంది కార్మికులకు 1100 చీపుర్లు 30 పంజలు, 178 జతల గౌజులు, 178 మస్కులను అందజేశారు. కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, మేనేజర్ అంజన్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించడం అతి ముఖ్యం

■ సెయింట్ ఆన్స్ స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ సందర్శించిన కార్పొరేటర్ సింగిరెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని సెయింట్ ఆన్స్ స్కూల్లో ప్రిన్సిపాల్ టీ నర్సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ లను సందర్శించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డిగారు మాట్లాడుతూ.. ఎదిగే పిల్లలకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యమైందని, ఆహార పదార్థాల పైన ఆహార అలవాట్ల పైన సంపూర్ణ అవగాహన ఉండాలని స్కూల్ యాజమాన్యం ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు



చేయడం అభినందనీయమని విద్యతో పాటు అన్ని రంగాలలో విద్యార్థులకు అవగాహన కల్పించినప్పుడే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని సింగిరెడ్డి పద్మా రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 26 రోజుల పాటు ప్రజా విజయోత్సవాలు

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 9:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా.. పెద్దఎత్తున ఉత్సవాలు నిర్వహించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా.. నవంబర్ 14నుంచి డిసెంబర్ 9 వరకు 26రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఉత్సవాల నిర్వహణపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం... ఉప ముఖ్యమంత్రి భట్టి అధ్యక్షతన సచివాలయంలో సమావేశమై.. ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దింపి... రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామన్న మల్లు భట్టి విక్రమార్క.. ఏడాది పాలనలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. దేశంలోని మరే రాష్ట్రంలో లేని తీరుగా విప్లవాత్మక మర్పులకు శ్రీకారం చుట్టామని, అంచనాలకు మించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. ఈ విషయాల్ని ప్రజలందరి ముందు ఉంచేందుకు.. ఈ వేడుకల్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలను కలుపుకుని.. 26 రోజుల పాటు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నామన్న భట్టి విక్రమార్క, ఈ ఏడాదిలో ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా కార్యక్రమాల రూపకల్పన జరగాలని నిర్దేశించారు. ప్రభుత్వ గ్యారెంటీ




పథకాలైన మహిళలకు ఆర్టీసీలో బస్సులో ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత కరెంట్, ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు, ఇందిరా మహిళా శక్తి తదితర పథకాలతో పాటు ప్రభుత్వం అమలుచేస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజల్లోకి తీసుకువెళతామని చెప్పారు.ఇప్పటికే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో 50 వేల ప్రభుత్వ కొలువులు కల్పించామన్న భట్టి, రూ. 18 వేల కోట్ల వ్యవసాయ రుణాల్ని మాఫీ చేసామని, మహిళా సంఘాలకు రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించామని చెప్పారు.భారత ప్రథమ ప్రధాని, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు నాడు ఈ ఉత్సవాలను ప్రారంభిస్తామన్న భట్టి విక్రమార్క, రాష్ట్రంలో పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలకు రూపకల్పన చేయనున్నట్లు వెల్లడించారు. ఉత్సవాల ముగింపు రోజైన డిసెంబర్ 9 న భాగ్యనగరంలో.. వేలాది మంది కళాకారులతో ప్రదర్శనలు చేస్తామని, ప్రత్యేక లేజర్ షోలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ రోజే గ్రూప్ 4 పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందచేయనున్నట్లు తెలిపారు. అదేరోజు... వివిధ శాఖల పాలసీలను ప్రకటించనున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా.. పరిశ్రమల ఏర్పాటుకు నూతన ఒప్పందాలు కుదుర్చడం, స్పోర్ట్ యూనివర్సిటీకి శంకుస్థాపన కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నట్లు భట్టి వివరించారు. 16 నర్సింగ్ కాలేజీలు, 28 పారా మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క... ఉస్మానియా ఆసుపత్రి.భవన నిర్మాణానికి శంకుస్థాపన సైతం ఉత్సవాల సమయంలోనే ఉండనున్నట్లు వెల్లడించారు. వీటిలో పాటే... రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ప్రారంభం సహా.. శాంత్ర భద్రతల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు తెలిపేలా... వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమాలకు పకడ్బందీ ఏర్పాట్లను చేయాలని సంబంధిత శాఖల కార్యదర్శులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ భేటీకి.. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సహా.. రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షురాలు అలేఖ్య పుంజాల, ప్రజాకవి జయరాజ్, వివిధ శాఖల కార్యదర్శులు హాజరయ్యారు.





## గొన్న కళాశాలలో స్కిల్ వెల్ ఒయాసిస్ క్యాంపస్ ఇంటర్వ్యూ

**జయభేరి, పరవాడ:**

స్థానిక గొన్న కళాశాలలో శనివారంస్కిల్ వెల్ ఒయాసిస్ కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూ నిర్వహించబడింది. ఈ కంపెనీ లో వెబ్ డెవలపర్, డిజిటల్ మార్కెటర్, వీడియో ఎడిటర్, గ్రాఫిక్ డిజైనర్, బుస్సినెస్ కన్సల్టెంట్, ఎల్ & డి స్పెషలిటీ రిక్రూటర్ వంటి స్థానాలకు సెలెక్షన్స్ నిర్వహించారు.ఈ కంపెనీ వారు విద్యార్థులకు ఇంటర్న్షిప్ కూడా అందజేయటం జరిగింది. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలో బిటెక్ విద్యార్థులు హాజరయ్యారు. ఈ క్యాంపస్ డ్రైవ్ కి 100 మంది విద్యార్థులు హాజరవగా అందులో 25 మంది విద్యార్థులు ఇంటర్వ్యూ పాసయ్యారు. ఈ కార్యక్రమంలో గొన్న కళాశాల సెక్రెటరీ గొన్న హెమ్ చంద్ నాయుడు గారు మాట్లాడుతూ కళాశాలలో వచ్చే ప్రతి ఒక్క అవకాశాన్ని విద్యార్థులు తప్పక వినియోగించుకొని వారి జీవితంలో అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు తమ జీవితాలలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని యాజమాన్యం కోరుకుంటుంది అని తెలిపారు.

## ప్రజా సమస్యలపై అనకాపల్లి ఎంపీకి వినతుల వెల్లువ

■ అనకాపల్లి క్యాంపు కార్యాలయంలో జిల్లా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన పార్లమెంటు సభ్యులు సీ.ఎం రమేష్

■ బాధితుల సమక్షంలో ప్రభుత్వాధికారుల దృష్టికి పలు సమస్యలు



**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం రమేష్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులకు గురిచేసిన కూటమి కార్యకర్తలు తమ సమస్యలను విన్నవించారు.అనకాపల్లి పట్టణం నుండి ఇటీవల జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించిన సంతోష్‌ని అభినందించి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని దానికి కావాల్సిన తోడ్పాటును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. విశాఖపట్నం ఈస్ట్ కోస్ట్ రైల్వే ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు గెజిటెడ్ హోదా కల్పించాలని వినతి పత్రం అందజేశారు.పలు నియోజకవర్గాల నుండి కార్యాలయమునకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి,సహనంతో వారి విన్నపాలను విని వారికి సామరస్యంగా సమాధానం ఇస్తూ సదరు సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు.పలు సమస్యలుకు సంబంధిత ప్రభుత్వ అధికారులుతో చరవాణి లో మాట్లాడి తక్షణ పరిష్కర మార్గం చూపించారు.ఈ సందర్భంగా గతంలో ఎంపీకి విన్నవించిన సమస్య పరిష్కారం అయిందని పలువురు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఏపీలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ




ఏపీలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను గత వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే వ్యవస్థ ఏర్పాటు చేసిన వైసీపీ ప్రభుత్వం.. దాన్ని పూర్తి స్థాయిలో నడపడంలో మాత్రం విఫలమైంది. దీంతో ఇప్పటికీ సచివాలయాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థపై కూటమి సర్కార్ కూడా కన్నెర్ర చేస్తోంది. ఈ నేపథ్యంలో ఉద్యోగులు కీలక నిర్ణయం తీసుకున్నారు. తాజాగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థను ఏర్పాటు చేసుకున్నారు.ఇప్పటికే పనిచేస్తున్న ఏపీ జేఏసీ అమరావతికి అనుబంధంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ ఏర్పాటైంది.గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగులు అందరూ ఐక్యంగా కలిసి నడవాలని సంస్థ అధ్యక్షుడు అర్లయ్య కోరారు. నూతన ప్రభుత్వానికి తోడ్పాటు, సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. మరోవైపు గత ప్రభుత్వ హయంలో అస్తవ్యస్తంగా ఉన్న గ్రామ సచివాలయం వ్యవస్థను ప్రభుత్వం గాడిలో పెట్టాలని ఏపీ జేఏసీ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు కోరారు. గత ప్రభుత్వం సకాలంలో ప్రొబెషన్ డిక్లేర్ చేయనందున ప్రతి సచివాలయ ఉద్యోగి సర్వీస్ పరంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని బొప్పరాజు ఆరోపించారు. నేటికీ స్పష్టత లేని జాబ్ చార్ట్, సర్వీస్ నిబంధనలు ఉన్నాయన్నారు. కొంతమంది ఏ శాఖకు చెందినవారో కూడా తెలియని అయోమయం స్థితిలో గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగులు ఉన్నారన్నారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఏపీ ఐకాస అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు.




# కిస్సిక్ అంటూ కిర్రెక్కిస్తానంటున్న శ్రీలీల


'పుష్ప' సినిమాలో 'ఊ అంటావా మావ..' పాట ఎంతటి హిట్ అయ్యిందో తెలిసిందే. ఒక్క పాటతో హీరోయిన్ స్థాయి క్రెడిబులిటీని కొట్టేసింది అందాల సమంత. త్వరలో 'పుష్ప 2' రాబోతున్నది. ఆనవాయితీ ప్రకారం తొలి పార్ట్‌లో ఉన్నట్టే ఈ మలి పార్ట్‌లోనూ ఓ ఐటమ్ నంబర్‌ని ఆడియన్స్ ఎక్స్‌పెక్ట్ చెయ్యడం కామన్. దాన్ని గ్రహించే 'పుష్ప 2'లో కూడా అదిరిపోయే ఐటమ్ సాంగ్‌ని ప్లాన్ చేశారు దర్శకుడు సుకుమార్. మరి ఈ సారి బన్నీతో అడుగు కలిపే తార ఎవరు? అనే విషయంపై ఇన్నాళ్లూ అటు మీడియాలో, ఇటు పరిశ్రమలో తర్జనభర్జనలు జరిగాయి. ఎట్టకేలకు ఈ పాటలో శ్రీలీల కనిపించనున్నట్టు తేటతెల్లమైపోయింది. రీసెంట్‌గా 'పుష్ప2' సెట్‌లో అల్లు అర్జున్, శ్రీలీల ఉన్న ఫొటో ఒకటి సోషల్ మీడియాలో లీక్ అయ్యింది. దాంతో మైత్రీ మూవీమేకర్స్ వారు అధికారికంగా ఆ పాట వివరాలను శనివారం ఎక్స్(ట్విటర్) ద్వారా తెలియజేశారు. ఇందులో 'కిస్సిక్..' అంటూ సాగే ఐటమ్ సాంగ్ హైలైట్‌గా నిలుస్తుందని వారు ఈ పోస్ట్‌లో వెల్లడించారు. గతంలో 'ఆహా' ఓటీటీకి సంబంధించిన ప్రకటనలో బన్నీ, శ్రీలీల కలిసి నటించారు. ఇప్పుడు 'పుష్ప2' కోసం మరోసారి ఇద్దరూ కలిసి నర్తించనున్నారు. ఇది బన్నీ ఫ్యాన్స్‌కు నిజం గా శుభవార్తే.



# గాయనిగా కొత్త అవతారం

నటి శ్రద్ధాదాస్ గాయనిగా అవతారం ఎత్తారు. సూర్య నటించిన ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రం 'కంగువా'లో ఆమె ఓ పెప్పీ సాంగ్‌ని ఆలపించారు. 'హోల్డ్ మీ.. హగ్ మీ.. కిస్ మీ.. కిల్ మీ..' అంటూ సాగిన ఈ పాటను రాకేందుమౌళి రాయగా, దేవిశ్రీప్రసాద్ స్వరపరిచారు. సాగర్, దేవిశ్రీలతో కలిసి శ్రద్ధాదాస్ ఆలపించారు. సూర్య, దిశా పటాని, బాబీడియోల్‌పై ఈ పాటను చిత్రీకరించారు. విడుదలైన కాసేపటికే ఈ పాట మిలియన్ల వ్యూస్ సాధించిందని, దేవిశ్రీ, శ్రద్ధాదాస్, సాగర్‌ల గాత్రం ఈ పాటకు ఆకర్షణగా నిలిచాయని మేకర్స్ తెలిపారు. శివ దర్శకత్వంలో కె.ఈ.జ్ఞానవేల్‌రాజా, వి.వంశీకృష్ణారెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న విడుదల కానున్న విషయం తెలిసిందే.






# అదే యానిమల్ పార్క్ లక్ష్యం

రణ్‌బీర్ కపూర్‌తో సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించిన 'యానిమల్' చిత్రం ఎంతటి విజయాన్ని అందుకుందో తెలిసిందే. దాదాపు 900కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టిందా సినిమా. ఈ సినిమా ముగింపులో దీనికి సీక్వెల్‌గా 'యానిమల్ పార్క్' రానున్నదంటూ దర్శకుడు వెల్లడించారు. దాంతో సీక్వెల్‌పై ఆడియన్స్‌లో ఆసక్తి నెలకొన్నది. తాజాగా 'యానిమల్ పార్క్' గురించి నిర్మాత భూషణ్‌కుమార్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. ' 'యానిమల్ పార్క్' తొలి పార్ట్‌ని మించి ఉంటుంది. ఇందులో బలమైన పాత్రలు ఉంటాయి. 'యానిమల్' కంటే ఎక్కువ థ్రిల్‌ను పంచడమే మా 'యానిమల్ పార్క్' లక్ష్యం. ప్రస్తుతం సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్' పనుల్లో బిజీగా ఉన్నారు. అది పూర్తవ్వగానే 'యానిమల్ పార్క్' మొదలవుతుంది. రానున్న ఆరు నెల్లలో ఈ సినిమా పనులు మొదలుపెట్టే అవకాశం కనిపిస్తున్నది.' అని తెలిపారు.

# రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' టీజర్ రిలీజ్

మెగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. 'గేమ్ ఛేంజర్ టీజర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు తీపికబురునందిస్తూ.. టీజర్‌ను విడుదల చేశారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. రామ్ చరణ్ - శంకర్ - దిల్ రాజు ట్రయోలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రమోషన్స్ స్టార్ చేసిన టీం తాజాగా టీజర్ కోసం ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో భారీ ఈవెంట్‌ను ప్లాన్ చేసింది. ఇక ఈ వేడుకలో రామ్ చరణ్‌తో పాటు కియారా అద్వానీ, దిల్ రాజు ఫ్యామిలీ, తదితరులు హాజరై సందడి చేశారు. బేసిక్‌గా రామ్ అంతా మంచోడు లేడు. కానీ వాడికి కోపం వస్తే.. వాడి అంతా చెడ్డోడు ఇంకొకడు ఉండడు అంటూ మాస్ డైలాగ్‌తో టీజర్ స్టార్ట్ అవుతుంది. ఇక గేమ్ ఛేంజర్ టీజర్ చూస్తుంటే.. రామ్ చరణ్ ఇందులో స్టూడెంట్‌గా, ప్రజల నేతగా, ఆఫీసర్‌గా రాజకీయ నాయకుడిగా నాలుగు పాత్రల్లలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా.. ఫస్ట్ టైం రామ్ చరణ్ పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో సినిమా చేస్తున్నాడు. ఫుల్ యాక్షన్ ప్యాక్‌డ్‌గా సాగిన ఈ ట్రైలర్‌ను మీరు చూసేయండి.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com